# ఈ నెలాఖరునాటికి వైద్య కళాశాల పూర్తి చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె ఎస్ఎల్‌బిసి కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల భవనాన్ని తనిఖీ చేశారు. టీజీ ఎస్ ఎంఐడీసీ చీఫ్ ఇంజనీర్ దేవేందర్ కుమార్ వైద్య కళాశాల భవన నిర్మాణ పనుల పరిస్థితిని వివరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30 నాటికి పనులను పూర్తి చేయాలని, డిసెంబర్ మొదటి వారంలో ప్రారంభానికి మిగతా 2లో

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 17, నవంబర్ 2024 పేజీలు - 8

# నల్గొండ పై మరిన్ని పరిశోదనలు రావాలి

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి






**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

తెలంగాణ సారస్వత పరిషత్తు నల్గొండ జిల్లా సర్వస్వాన్ని రూపొందించి విడుదల చేస్తున్నదని, గతంలో అనేక మంది వ్యక్తులు, సంస్థలపై కొన్ని జిల్లాలలో సారస్వాలు వచ్చినప్పటికీ తెలంగాణ సారస్వత పరిషత్తు రూపొందించిన నల్గొండ జిల్లా సారస్వము సమగ్రంతో కూడుకొని ఉందని ,తెలంగాణ సారస్వత పరిషత్తు తీసుకువచ్చిన ఈ గ్రంథంలో అన్ని అంశాలను పొందుపరిచారని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ సారస్వంత పరిషత్తును అభినందించారు. నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంధావిష్కరణ సభలో చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు ఆచార్య సూర్య ధనుంజయ్, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఆచార్య సాగి కమలాకర్ శర్మ, సంయుక్త సంచాలకులు సమాచార ప్రజా సంబంధాల శాఖ కన్నెకంటి వెంకట రమణ, కార్యదర్శి జుర్రు చెన్నయ్య మాట్లాడుతూ, తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, పర్యాటక ప్రదేశాలు, జాతరలు, పండుగలు, వైద్య ఆరోగ్య వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి మొదలైన అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరిస్తున్న సమగ్ర స్వరూప గ్రంథాల పరంపరలో ఇది 20వ జిల్లా అని అన్నారు. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జరిగిన ఈరోజు కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం వైఎస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనుంజయ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ, సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెకంటి వెంకటరమణ, నాగార్జున డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్,, ప్రముఖ సాహితీవేత్త డా. శ్రీరంగాచార్య, డా. తండు కృష్ణ చైతన్య, డా. బండారు సుజాత శేఖర్, మిగతా 2లో

# వైద్య వృత్తిలో పనిచేయడం చాలా గొప్ప విషయం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






**నల్గొండ జిల్లా బ్యూరో**

వైద్య వృత్తిలో పనిచేయడం చాలా గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులకు ఉద్దేశించి ఇమ్యునైజేషన్ పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అంతేకాక రాష్ట్ర కుటుంబ, వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులకు ఉద్దేశించి రూపొందించిన కరదీపికను విడుదల చేశారు. అనంతరం ఆమె శిక్షణ కార్యక్రమానికి హాజరైన వైద్యులను ఉద్దేశించి మాట్లాడుతూ వైద్యవృత్తి అత్యంత పవిత్రమైందని, అలాంటి వృత్తిలో పనిచేయడం గొప్ప విషయం అని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం ఉదయం 9 నుండి 4 గంటల వరకు ప్రభుత్వ వైద్యులు తప్పనిసరిగా ఆసుపత్రిలో ఉండి పనిచేయాలన్నారు .ఇకపై బాగా పనిచేసిన వైద్యాధికారులకు వారి పనితీరు ఆధారంగా ప్రతినెల ఒకరికి 16 వేల రూపాయల చొప్పున పారితోషకం అందజేస్తామని ప్రకటించారు. ఇందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామని, కమిటీ నిర్ణయించిన వారికి ఈ పారితోషకాన్ని ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. డాక్టర్లు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని, వైద్యులకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ ఓలు, ప్రోగ్రాం అధికారులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యాక్సినేషన్ లో వచ్చిన కొత్త విషయాలు, వైద్యులు పాటించాల్సిన ప్రోటోకాల్ తదిత అంశాలపై పొందుపరచడం జరిగింది.

# కుల సంఘాలతో ప్రజాభిప్రాయ సేకరణ

## బీసీల శాతం ప్రకారం.... స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఉండాలని కుల సంఘాల విజ్ఞప్తి

### డెడికేషన్ కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు





**నల్గొండ ఉమ్మడి జిల్లా బ్యూరో**

స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు ఎలా ఉండాలో అనే ముఖ్య ఉద్దేశంతో హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక డెడికేషన్ కమిషన్ ఏర్పాటైనట్లు రాష్ట్ర వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మిగతా 2లో

# నిజాయితీ చాటుకున్న చిలుకూరు పత్రికా ఏజెంట్ శ్రీనివాసరావు

వివరాలు 8లో

# ఇనుప స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం విద్యుత్ అధికారులు పట్టించుకోరూ....



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పలివెల గ్రామానికి చెందిన గోసుకొండ మల్లేష్ అనే రైతు పొలంలో గత కొన్నాళ్లుగా 11కెవి విద్యుత్తు కరెంటు ఇనుప స్తంభం ఉండడం వల్ల కరెంట్ షాక్ వస్తుంది అని శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు అధికారులు పట్టించుకోని వెంటనే ఇనుప స్తంభం స్థానంలో సిమెంట్ కరెంట్ స్థంభం వేయాలని రైతు అధికారులను వేడుకుంటున్నారు. ఇకనైనా మండల, జిల్లా విద్యుత్తు అధికారులు పట్టించుకోని కొత్త విద్యుత్తు స్థంభం వేయాలని రైతు అధికారులను కోరుతున్నారు.

# నూతన ఎస్ఐని సన్మానించిన సంతోష్ యాదవ్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ మండలానికి నూతన ఎస్సైగా వచ్చిన కృష్ణారెడ్డినీ యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ శనివారం శాలువాతో సన్మానించారు. ఇక్కడ పనిచేసిన రంగారెడ్డి నల్లగొండకు బదిలీపై వెళ్లడంతో కృష్ణారెడ్డి మర్రిగూడకు వచ్చారు. ఈ నేపథ్యంలో సంతోష్ యాదవ్ యువజన సంఘాల సభ్యులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ రాజకీయ అంశాలకు తావు లేకుండా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరినట్లు ఆయన వెల్లడించారు. మండలంలో ప్రజలు శాంతియుత ధోరణిలో ఉంటారని వెల్లడించారు. విధి నిర్వహణలో పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తానని సంతోష్ యాదవ్ హామీ ఇచ్చారు.

## మర్రికుంటలో అయ్యప్ప దేవాలయంలో

# పడిపూజ అన్నదానం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మర్రికుంట దేవాలయంలో స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం కరణం చంద్రశేఖర్, ధర్మపత్ని రమ్య, వారి కుమారులు దక్షిత్, చెర్రీ, మాలాధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం చేపట్టినారు. సాయంత్రం అయ్యప్ప దేవాలయంలో పడిపూజ కార్యక్రమం సీనియర్ గురుస్వామి సంజీవయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి మెట్ల పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇట్టి పూజా కార్యక్రమంలో సీనియర్ గురుస్వాములు కర్ణం వెంకయ్య గురుస్వామి, రాజలింగయ్య గురుస్వామి, ఉల్లెందుల వెంకటయ్య గురుస్వామి, చెరుకుపల్లి నాగేశ్వరరావు గురుస్వామి, మాలాధారణ స్వాములు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

## ఎస్ఐ క్రాంతి కుమార్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం పేదలకు అందించే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉదయం పెట్రోలింగ్ చేస్తుండగా వెంపటి వైపు నుంచి ఒక అశోక్ లీల్యాండ్ వాహనంలో యాదాద్రి భువనగిరి జిల్లా చెందిన ఇద్దరు వ్యక్తులు 20 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రేషన్ బియ్యం తక్కువ ధరకు కొని హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న కోళ్ల ఫారాలకి అధిక ధరలకు అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించుకోవాలని తరలిస్తున్నట్లు తెలిసిందని అన్నారు.బియ్యంతో పాటు గూడ్స్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# రైతు పండించిన వరి ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## తహసిల్దార్ దయానందం



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రైతులు పండించిన వరి ధాన్యం మొత్తాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తహసిల్దార్ దయానందం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్‌ని ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడినారు. ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎవరు దారులను నమ్మవద్దని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరిగినా తన దృష్టికి తీసుకురావాలని కోరినారు. ఈ కార్యక్రమములో ఎస్సై క్రాంతి కుమార్, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

# రఘునాథపురంలో వ్యక్తి దారుణ హత్య

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం జరిగింది. పోలీసుల నుంచి సేకరించిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన రైతు మజ్జిగ యాదగిరి (55-60) శనివారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పని ముగించుకుని సైకిల్ పై ఇంటికి తిరిగి వస్తుండగా పెద్దమ్మ గుడి సమీపంలో ఉదయం 8:30 ప్రాంతంలో గ్రామానికి చెందిన సైకో వడ్లకొండ నాగరాజు కర్రతో తలపై విచక్షణ రహితంగా కొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పారిపోతున్న నిందితుని గ్రామస్తుల సహకారంతో వెంబడించి పట్టుకున్నారు.నిందితుని పోలీస్ స్టేషన్ తరలించారు. నిందితుడు నాగరాజు గతంలో నేరాలకు పాల్పడి జైలుకు వెళ్లి ఇటీవల తిరిగి వచ్చాడు. నిందితుడిని తమకు అప్పగించాలని, హత్యకు గురైన వ్యక్తి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించకుండా బంధువులు, గ్రామ ప్రజలు ఆందోళన చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యాదాద్రి ఏసిపి రమేష్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట సీఐ రమేష్ కుమార్, ఆలేరు, తుర్కపల్లి ఎస్సైలు స్పెషల్ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొండాపురం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తేనెపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి కృష్ణయ్య (40) మతిస్థిమితం లేకుండా గ్రామాలలో తిరుగుతుంటాడు. కృష్ణయ్య అతని అన్న బుచ్చయ్య దగ్గర ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి కొండాపురం గ్రామంలో రోడ్డుపై తిరుగుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి వివాహం కాలేదు. మృతుని అన్న బొడ్డుపల్లి బుచ్చయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# తునికినూతల తండ గ్రామ పంచాయతీలో భూమి సర్వే





తిరుమలగిరి సాగర్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలో చేపట్టిన ధరణి పైలట్ ప్రాజెక్టు పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్లతో తిరుమలగిరి సాగర్ తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేకి సంబంధించిన పలు అంశాలపై, అలాగే దరఖాస్తుల ప్రస్తుత పరిస్థితి పై ఆమె పరిశీలించారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఈ సర్వేతో పాటు, పైలెట్ ప్రాజక్ట్‌కు సంబంధించి అన్ని విషయాల్లో ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా చేయాలని ఆమె సూచించారు. తునికినూతల తండా నుండి అటవీ భూమి పై వచ్చిన దరఖాస్తు పై ఆమె తునికి నూతల తండాకు వెళ్లి భూమిని పరిశీలించారు. అటవీ భూమి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉందని అన్నారు. తిరుమలగిరి సాగర్ తహసిల్దార్ అనిల్ తదితరులు ఉన్నారు.

సూర్య



# 7 వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్‌లు, రియంబర్స్‌మెంట్

## వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్

### బీసీ సంఘ నాయకులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలో శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, రియంబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపుమేరకు స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ 7వేల కోట్ల తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలా సంక్షేమ హాస్టల్లో నిత్యవసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని అద్దె భవనాల్లో ఉన్నటువంటి హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ వలన విద్యార్థులకు ఇబ్బంది కరం ప్రైవేట్ కళాశాలలో యాజమాన్లు కాలేజీలు నడపలేని పరిస్థితి ఏర్పడుతుంది. సామాన్యులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. తక్షణమే ప్రభుత్వం పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తూ న్యాయం చేయాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, బహుజన మేధావి బడుగు బలహీన వర్గాల నాయకులు డాక్టర్ ఏకుల రాజారావు, భవిత డిగ్రీ కళాశాల డైరెక్టర్లు పల్స మల్లేష్ గౌడ్, వెంకట్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్, కూరెళ్ళ కృష్ణాచారి, తూటపల్లి శీను,కొండ లలిత, జిల్లా రాములు, రాస మల్ల నాగయ్య ముదిరాజ్, కలగోని రమేష్ గౌడ్, లింగంపల్లి మధు, రెడ్డి కోటేష్, అంజి, ప్రైవేట్ కాలేజీ యజమానాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



మేళ్ళచెరువు, మేజర్‌న్యూస్ : శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారికి, దర్శనానికి వచ్చిన భక్తులకు చక్కెర పొంగళ్ళు పులిహోర, నిర్వహణ కమిటీ సభ్యులు, శివాలయం చైర్మన్ శాగంరెడ్డి శంబిరెడ్డి, ఉమ్మడి మేళ్లచెరువు మండలం మాజీ ఎంపీపీ శ్రీ లక్ష్మి రామకృష్ణారెడ్డి, భోగాల శ్రీనివాస్ రెడ్డి చిలకమ్మా మునగాల పాపి రెడ్డి, జంగ శ్రీనివాసరావు,టిప్పర్ శ్రీనివాసరావు, బారెడ్డి వెంకట్ రెడ్డి, నాగేళ్ల రవీందర్ రెడ్డి, వేముల మట్టారెడ్డి, కొప్పురావూరి పూర్ణచంద్రరావు, కటకం కేశవరావు, నాగ మల్లేశ్వరరావు,నిర్వహణకు సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# సిపిఎం జిల్లా మహా సభలను జయప్రదం చేయాలి

## సిపిఎం మండల కార్యదర్శి వట్టేపు సైదులు

మేళ్ళచెరువు, మేజర్‌న్యూస్ : ఈనెల 29 30 డిసెంబర్ 01 తేదీల్లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వట్టేపు సైదులు కోరారు. శనివారం మండలంలోని కందిబండ గ్రామంలోని జిల్లా మహాసభల పోస్టర్లు ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ ఈనెల 29న సూర్యాపేటలో భారీ బహిరంగ సభ జరగనుందని ఇట్టి బహిరంగ సభకు కేంద్ర నాయకత్వం హాజరవుతున్నందున ఈ ప్రాంత రైతులు రైతు కూలీలు కార్మికులు కర్షకులు మేధావులు సబ్బండ వర్గాల ప్రజలు హాజరై బహిరంగం సభను



విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఆనంద్,వివిధ రంగాల కార్మికులు తదితరులు ఉన్నారు.

# తల్లిదండ్రులను మించిన దైవం లేదు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తల్లిదండ్రులను మించిన దైవం లేదని ప్రముఖ కవి, రచయిత, నటుడు అక్కిరాజు సుందర రామకృష్ణ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవన విలువలు విద్యలో భాగంగా లైన్స్ క్లబ్ మీర్పేట్ వారి సారథ్యంలో విద్యార్థులకు గురువు, తల్లిదండ్రులు ,విద్య, ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులు చెప్పిన ప్రకారం నడుచుకుంటూ జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, మెరుగు వెంకట దాసు, లైన్స్ క్లబ్ మీర్పేట అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, సభ్యులు నారాయణరావు, వీరభద్రరావు ,గుడిగంటల రాములు, ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉపేందర్ రావు, శ్రీనివాస చారి, బిక్షమయ్య ,సతీష్ కుమార్, మధుకర్, విష్ణు, విశ్వేశ్వరరావు, అంబాజీ ,సుజాత, మాధురి, హరిత ,వెంకటలక్ష్మి, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ రైతులను పునరుద్ధరించాలి

## మండల అధ్యక్షులు పడకంటి మదార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆదర్శ రైతులను పునరుద్ధరించాలని ఆదర్శ రైతుల దేవరకొండ మండల అధ్యక్షులు రేనయ్య గౌడ్, డిండి మండల అధ్యక్షులు చాట్ల గెల్వలయ్య అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక పరిధిలో ఏర్పాటుచేసిన ఆదర్శ రైతుల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా వచ్చి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆదర్శ రైతులను పునరుద్దీకరించి విధుల్లోకి తీసుకుంటామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత తప్పనిసరిగా ఆదర్శ రైతులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తెలిపారని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షకు పైచిలుకు ఆదర్శ రైతు ఉన్నప్పటికీ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించి రైతులకు ఆదర్శ రైతులు సమన్వయం చేసి ప్రభుత్వం ఇచ్చేటువంటి సంక్షేమ పథకాలు తెలియజేస్తామని వారన్నారు. రైతులను బలోపేతం చేసే శక్తి కేవలం ఆదర్శ రైతులకు మాత్రమే ఉంటుందని, గత పది సంవత్సరాల కాలంలో ఆదర్శ రైతులను పట్టించుకోకుండా లక్ష మంది కుటుంబాలను కెసిఆర్ ప్రభుత్వం రోడ్డు పాలు చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు ఆదర్శ రైతులకు సమన్యాయం చేసి వారి కుటుంబాలను ఆదుకున్న ఘనత రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందని వారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆదర్శ రైతుల పునరుద్ధరీకరణ చేపట్టి వారి కుటుంబాలకు న్యాయం చేయాలని వారు అన్నారు. అనంతరం చింతపల్లి మండల ఆదర్శ రైతుల మండల కమిటీ ని ఏర్పాటు చేశారు. ఆదర్శ రైతుల చింతపల్లి మండల అధ్యక్షులుగా పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన పడకండి మదార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నెల్వలపల్లి గ్రామానికి చెందిన కదారి మల్లయ్య యాదవ్, యామిని కృష్ణారెడ్డిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పాతిరెడ్డి వెంకట్ రెడ్డి, రామావత్ మోత్యను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా ఎల్లంకి రాధాకిషన్, గొంది సుధాకర్ రెడ్డిని ఎన్నుకున్నారు. కోశాధికారిగా భాస్కర్ శర్మని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జె.లింగమయ్య డిండి జాయింట్ సెక్రెటరీ, శైలేశ్వరం యాదవ్, కే.నారాయణ, కురుమేటి రామకృష్ణ, కురుమేటి మహేందర్, రెడ్డగోని యాదయ్య, ముదిగొండ నారయ్య, ఎల్లంకి రాధాకిషన్, పిల్లి సోమయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ ఫెయిర్‌కు ఎన్నికైన జడ్పిహెచ్ఎస్ విద్యార్థి

## తోలు అజయ్ కుమార్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : హర్యానా రాష్ట్రంలోని పంచకుల జిల్లాలో జరగబోతున్న జాతీయ సైన్స్ ఫెయిర్‌కు జడ్.పి.హెచ్.ఎస్ వెంకటేశ్వర నగర్ (మాల్) పదవ తరగతి విద్యార్థి తోలు అజయ్ కుమార్ ఎంపిక అయ్యారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు, గైడ్ టీచర్ శ్రీమతి శ్రీ విద్యాని, సైన్స్ ఫెయిర్‌కు ఎన్నిక కాబడిన విద్యార్థి తోలు. అజయ్ కుమార్ ను పాఠశాల తరఫున ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు.కృష్ణవేణి, పిఆర్టియు చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి వోలి.సుధీర్ కుమార్, పిఆర్‌టియు. సీనియర్ నాయకులు అన్వర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పిఆర్‌టియు చింతపల్లి మండల శాఖ తదితరులు ఉన్నారు.

### డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే

# సీపీఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

దామరచర్ల, మేజర్‌న్యూస్ : సీపీఎం 21వ జిల్లా మహాసభలు సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ లో జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి రావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాలోత్ వినోద్ నాయక్ పిలుపు నిచ్చారు. ఈరోజు సీపీఎం దామరచర్ల మండల కమిటీ సమావేశం ఎస్ పాపా నాయక్ అధ్యక్షతన స్థానిక సిపిఎం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించి జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరాటాలు లేనిదే పాలక పక్షాలు తమ ఇష్టానుసారంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలనా కొనసాగిస్తాయని, ప్రజా వ్యతిరేక విధానాలను నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. ప్రజల అభివృద్ధి ఏజెండా పక్కకు పోయి పెట్టుబడిదారులు దోపిడీదారులకు అనుకూలమైన విధానాలు తీసుకొని దేశాన్ని దివాలా తీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటిలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వం



పై విశ్వాసం సన్నగిల్లకముందే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని సంక్షేమానికి సంబంధించిన నిధులు విడుదల కావడం లేదని అన్నారు.రైతులు పండించిన వరి పత్తి వెంటనే కొనుగోలు చేసి డబ్బులు రైతులు ఖాతాలో వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాలోతూ వినోద్ నాయక్ మండల కమిటీ సభ్యులు పాపా నాయక్, దయానంద్, కోటిరెడ్డి, ఎర్ర నాయక్, సుభాని, వెంకటయ్య, శ్రీను, కాంతారావు, చంద్రకళ, దుర్గయ్య, కాజా మొహిద్దిన్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈనెల 29, 30 డిసెంబర్ 1వ తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ సుమాంజలి ఫంక్షన్ హాల్‌లో జరిగే సిపిఐఎం జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కామ్రేడ్ తోట్ల మల్సూర్ స్మారక భవనంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇట్టి మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 23 మండలాలు, ఆరు పట్టణ కమిటీల నుండి 12 00 మంది ఎంపిక చేయబడిన ప్రతినిధులు హాజరవునున్నట్లు తెలిపారు. ఈనెల 29న సూర్యాపేట పట్టణంలో మహా ప్రజాప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించ నున్నట్లు వారు తెలిపారు. ఈ బహిరంగ సభకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యావంతులు, మేధావులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బొజ్జ శ్రీను, మండల కమిటీ సభ్యులు తోట్ల లింగయ్య, గజ్జల శ్రీనివాసరెడ్డి, బత్తుల తిరుమలేష్, గాజుల జానయ్య, బాణాల సత్య, తొట్ల రాంబాబు, పంచపెల్లి లక్ష్మయ్య, ముళ్ళ సంజీవ పాల్గొన్నారు.

### ఎంపీడీవో, తహసిల్దార్‌ల ఆధ్వర్యంలో

# స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహణ

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి నూతనకల్ మండలంలోని అన్ని రకాల మాలధారణ స్వాములకు ప్రతినిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల అభివృద్ధి అధికారి సునీత, తహసిల్దార్ శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగం



జయసుధ సుధాకర్ రెడ్డి, గురు స్వాములు కాముని సత్యనారాయణ,చూడి మధుసూదన్ రెడ్డి, తీగల శ్రీనివాసరెడ్డి,నాగం సుధాకర్ రెడ్డి,బొడ్డుపల్లి అంజయ్య,కల్లెం కృష్ణారెడ్డి,కల్లెం వెంకట్ రెడ్డి, కల్లెం శంభా రెడ్డి,బద్దం ప్రశాంత్ రెడ్డి,స్వాములు మారగాని రమేష్, బొడ్డుపల్లి ఉదయ్, కాముని కిరణ్, లింగాల రామచంద్రయ్య, వెంకన్న, అంజి, లింగమూర్తి, మల్లేష్, మధు వెంకటయ్య తదితర స్వాములు పాల్గొన్నారు.

### పత్రికా విలేకరులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు

# వేమన్ రెడ్డి సన్మానం




కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రం లోని పాలకేంద్రం రైతు విశ్రాంత భవనం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని పత్రికా విలేకరులకు సన్మానం చేయడం జరిగింది.. ఈ సందర్బంగా వేమన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు మన చుట్టూ జరిగే మంచి చెడులను సమాజంలో అందరి దృష్టికి తీసుకువస్తూ, సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో ముందుంటూ ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక అని నిజాన్ని నిర్భయంగా వెల్లడిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకై కలమే కరవాలంగా చేసుకుని యుద్ధం చేసే ప్రతి పాత్రికేయుడికి జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యా నాయక్ కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాక అనిల్ మరియు మండల పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని కల్లూరు గ్రామంలో శనివారం అయ్యప్ప స్వాములకు కార్తీక మాసం సందర్భంగా జనసేన పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కార్తీక మాసంలో చతుర్మాస దీక్షలో ఉంటారనిఅన్నారు. కార్తీక మాసం అంటే భారతదేశం అంతా భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలలో పాల్గొంటారు. ఈ కార్తీక మాసంలోనే అయ్యప్ప స్వాములు మాల ధరించి అయ్యప్ప స్వామిని స్మరిస్తూ నలబై ఒక్క రోజులు దీక్షలు చేపడతారని తెలిపారు. అయ్యప్ప స్వామి మాల వేసుకున్న ప్రతి ఒక్కరికి నమస్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంజి,కల్లూరు గ్రామంలోని అయ్యప్ప స్వాములు గుడుగుంట్ల బిక్షం, అనంతు నాగరాజు,బుడిగే మట్టయ్య, మేకపోతుల గోపి, రమేష్, వీరాస్వామి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని చిలేపల్లి వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ వద్ద ధాన్యం ట్రాక్టర్లకు టోకెన్లు పంపిణీ చేస్తున్న విషయాన్ని శనివారం హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మండల తహసీల్దార్ సైదులు, వ్యవసాయ అధికారి జావేద్ తదితరులు పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో చేస్తున్న సమగ్ర కుటుంబ సర్వే ను ఆర్డీఓ పరిశీలించారు. అనంతరం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి భారీగా ధాన్యం వచ్చేటట్లు రైతులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కాల నరేందర్ రెడ్డి, బెల్లంకొండ నరసింహారావు, నాయకులు పాండు నాయక్, బారి సోమయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : రైతులకు మద్దతు ధర ఇవ్వడం కోసం రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రం చిన్న అడిషర్ల పల్లి కేంద్రాన్ని నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి శనివారం సందర్శించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యత గల తేమశాతం దొడ్డు రకం దాన్యాన్ని కొనుగోలు సెంటర్ కు తీసుకోవచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జానకి రాములు, ఏఈవోలు మల్లేష్, సురేష్, మాధురి, పిఏసిఎస్ సిబ్బంది హరి, సీఈఓ పల్లా తిరుపతిరెడ్డి స్థానిక రైతులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ టీటీడీ దేవస్థాన కళ్యాణ మండపం మరమ్మత్తులు చేపట్టాలి

## – బడుగు లక్ష్మయ్య



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో తెలుగుదేశ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నిమునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్, తెలుగుదేశం పార్టీ మండల బడుగు లక్ష్మయ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంను మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 1995లో ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుచే ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు అది శిథిలావస్థలో ఉందనిఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్నితిరుమల తిరుపతి బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తాననితెలిపారని అన్నారు. గతంలో విపరీతమైన వర్షం పడడం వల్ల కళ్యాణ మండపం ప్రహరీ గోడ కూలిపోవడం జరిగిందని అన్నారు.నన్నూరి నర్సిరెడ్డి సహకారంతో తిరిగి పునః ప్రారంభం చేసేందుకు తెలుగుదేశం పార్టీ తమ వంతు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వర్కల వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్ గౌడ్, చౌటుప్పల మున్సిపల్ టిడిపి అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, గోశిక పాండు, చిలువేరు రాజు, మండల టిడిపి కార్యవర్గ కార్యదర్శి తడక కోటేశ్వర్, టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి, శ్రీనివాస్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు, సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు.దేశంలో పెరిగిపోతున్న నిత్యవసర ధరలు, రైతుల సమస్యల గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో,రాష్ట్రంలో ప్రజలందరికీ సమస్యలు లేనట్లుగా వ్యక్తిగత మత రాజకీయాల గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసమని అన్నారు.కార్పొరేట్ సంస్థలకే మేలు చేసేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలే సామాన్యుల సమస్యలపై మాట్లాడుతున్న విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు దేవరం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు,యల్లావుల రమేష్,దొంతగాని సత్యనారాయణ , జడ శ్రీనివాస్,జక్కుల రమేష్, మామిడి వెంకయ్య, నరసయ్య, ముస్తఫా,గాంధీ పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో బైపాస్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో అసంపూర్తిగా ఉన్న బైపాస్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి



కావచ్చాయని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డిలు అన్నారు.శనివారం రింగ్ రోడ్డు నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భాస్కర్, గౌడ సొసైటీ పట్టణ అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవినాయక్, డిఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు,కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, సలీం పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని చైతన్య పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మేరెడ్డి యల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే క్రమశిక్షణను అలవర్చుకుని చదువులో రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు శరత్, ఆనంద్, హుస్సేన్ మియా, మనోహర్, శ్రావణి పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణ కోసం మాదిగలంతా ఏకం కావాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఏబిసిడి వర్గీకరణ కోసం మాదిగలంతా ఏకం కావాలని తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ పిలుపునిచ్చారు.శనివారం పట్టణంలోని టౌన్ హాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పేదల రవి అధ్యక్షతన జరిగిన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ నెల 29 హైదరాబాదులో జరగబోయే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సులో అధిక సంఖ్యలో మాదిగలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏబిసిడి వర్గీకరణ కోసం నిరంతరం పోరాడతానని అన్నారు. కార్యక్రమంలో రావూరి విజయ భాస్కర్, కనుకు జానయ్య, మరికంటి అంబేద్కర్,పిడమర్తి నారాయణ, మేళ్లచెరువు ముక్కంటి, వెంకటయ్య, కాటమయ్య, రాము, సైదులు, రవీందర్, గురుస్వామి, శ్రీకాంత్, బాబు పాల్గొన్నారు.

# కేవలం రాజకీయాల కోసమే బీజేపీ మూసి పైన రాద్ధాంతం చేస్తుంది

## మూసి ప్రక్షాళనకు అడ్డం ఎవరొచ్చినా ఊరుకునేది లేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మూసీ పైన బీజేపీ నేతలు కొత్త డ్రామాలు మొదలు పెట్టారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు



మండిపడ్డారు. ఈ సందర్భంగా యాదగిగుట్ట పట్టణంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ మూసి పునరుజ్జీవ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి బీఆర్ఎస్‌తో కుట్రలు చేస్తున్నారన్నారు. మూసి బాధితులతో కలిసి ఒక రోజు రాత్రి ఉంటామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనటం సిగ్గుగా ఉందని కానీ మూసి మురికి లో అనేక దశాబ్దాలుగా నిరుపేదలు ఉంటున్నారన్నారు. మురికి కంపులో, దోమల మధ్య రోగాల బారిన పడి విధి లేక ప్రజలు అక్కడే నివాసముంటున్నారన్నారు. మూసి కంపు లో మూడు నెలలు ఉండాలని మా సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ నేతలకు ఛాలెంజ్ విసిరారని తెలిపారు. కిషన్ రెడ్డి మాత్రం ఒక రాత్రి షో చేయడానికి మీడియా ప్రచారం కోసం వెళ్తున్నారని..ఒక రాత్రి ఉండి మీరు ఏం సాధిస్తారు. అని ప్రశ్నించారు. దోమ తెరలు, ఫ్యాన్లు, మాస్కులు లేకుండా ఆరు బయట బీజేపీ నాయకులు నిద్ర పోవాలని చాలెంజ్ విసిరారు. మీడియా కోసమే కిషన్ రెడ్డి , బీజేపీ నాయకులు షో చేస్తున్నారన్నారు. మూసి బాధితులపైన మీకు ఏ మాత్రం ప్రేమ ఉన్నా మూసి పునరుజ్జీవ ప్రాజెక్టు కు సహకరించాలన్నారు. మూసి పునర్జీవం కావాలి కాని ఎవరిని అక్కడి నుంచి ఖాళీ చేయించవద్దని కిషన్ రెడ్డి అర్థం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. సబర్మతి, నమామీ గంగే కార్యక్రమాల కోసం అక్కడ ఎవరిని ఖాళీ చేయించలేదా..? అని ప్రశ్నించారు. గుజరాత్ లో 40 వేల కుటుంబాలను తరలించారని, మరెందరికో పునరావాసం కల్పించకుండా మోసం చేసిన ఘనత మీది అన్నారు.కిషన్ రెడ్డి కి ఏ మాత్రం సికింద్రాబాద్, హైదరాబాద్ ప్రజల పైన ప్రేమ ఉన్నా మూసీ ప్రక్షాళన కు సహకరించాలన్నారు. కేంద్రంతో మాట్లాడి మంచి కార్యక్రమానికి నిధులు తీసుకురావాలన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మాత్రం నదులను ప్రక్షాళన చేయొచ్చు.లక్షల మందిని అక్కడి నుంచి ఖాళీ చేయించవచ్చు కానీ తెలంగాణలో మాత్రం మూసి ప్రక్షాళన చేయొద్దా..? ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. కేవలం రాజకీయాల కోసమే బీజేపీ మూసి పైన రాద్ధాంతం చేస్తోందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి చేస్తున్న కుట్ర ను ప్రజలు అర్థం చేసుకోవాలని మూసి ప్రక్షాళనకు అడ్డం ఎవరొచ్చినా ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మండిపడ్డారు.

# యాదాద్రిలో పోటెత్తిన భక్తజనం

## వ్రతాలలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదాద్రి నరసింహస్వామి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. శనివారం కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులు సత్యనారాయణస్వామి వ్రతాలు చేయించడానికి భారీగా తరలివచ్చారు. దీంతో వ్రత మండపాలు నిండిపోయి భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాముననే స్నానాలు చేసి, సత్యనారాయణస్వామి వ్రతాలు చేపించి, కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. శివాలయంలో పార్వతీ పరమేశ్వరులకు అభిషేకం, అర్చనలు జరిపిస్తున్నారు.కార్తీక మాసం కావడంతో కార్తీక దీపాలు వెలిగించడానికి భక్తులతో పాటు స్థానికులు కూడా భారీగా తరలివచ్చారు. కార్తీక మాసం శివకేశవులను దర్శించుకుని కార్తీక దీపాలు వెలిగిస్తే కోరిన కోర్కెలు నెరవేరతాయని భక్తుల ప్రగాడ నమ్మకం. వ్రతాలు, కార్తీక దీపాలు వెలిగించిన తర్వాత భక్తులు యాదాద్రీశుడిని దర్శించుకుని తరిస్తున్నారు. కార్తీక మాసం కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో నరసింహుని దర్శనానికి రెండు గంటల సమయం పడుతోంది.

# అంజన్న గట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామ సమీపంలో గల అంజన్న గట్టు ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రామలింగేశ్వర స్వామిని సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనను గజమాలతో సన్మానించారు. అనంతరం అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు, జిల్లా ఓబీసీ కన్వీనర్ దేవరుప్పల ఐలయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోన్నాయిల రఘు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలకు ఆస్తుల కంటే ముందు ఆరోగ్యాన్ని అందించాలి

## - అరికెపూడి గాంధీ





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పిల్లలకు ఆస్తుల కంటే ముందు ఆరోగ్యం అనే భాగ్యాన్ని అందించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కోరారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని హరిత పారిశ్రామిక పార్కులో రమణి డాక్టర్ ప్రసాద్‌లు నెలకొల్పిన "రమణి బయో కాంపోస్టికా" పరిశ్రమను ఆయన ప్రారంభించారు. పరిశ్రమ సైన్ బోర్డును టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మొక్కజొన్న పొట్టు నుంచి సంచులు తయారు చేసే యంత్రాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అరికపూడి గాంధీ మాట్లాడుతూ... నిత్యం ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ మూలంగా ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. మనం వాడుకొని పారవేసిన ప్లాస్టిక్ సంచులు భూమిలో కరిగేందుకు ఎనిమిది వందల సంవత్సరాలు పడుతుందని, పర్యావరణానికి ఎంతో నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ పరిశ్రమలో మొక్కజొన్న పొట్టుతో తయారయ్యే బయోడిగ్రేడబుల్ సంచులు భూమిలో 90 రోజుల్లోనే కరిగిపోతాయని పర్యావరణానికి పశువులకు ఇలాంటి నష్టం జరగదని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అంచలంచలుగా ప్లాస్టిక్ ను గుట్కాను గంజాయిని పూర్తిగా నిషేధించాలని దీనికి యువత నడుంబిగించాలని కోరారు. వ్యాపారం కోసం కాకుండా సమాజానికి తమ వంతు సహాయం చేసేందుకు బయోడేబుల్ సంచుల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేసిన రమణి డాక్టర్ ప్రసాద్ దంపతులను ఆయన అభినందించారు.

**తల్లి లాంటి భూమాతను కాపాడుకోవాలి**
**బికోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే**

భూమి తల్లి లాంటిదని, భూమాతను కాపాడుకునేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని వాడుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ప్లాస్టిక్ లేని కాలంలో పూర్వీకులు కాలుష్యం లేకుండా రోగాలు లేకుండా ఆరోగ్యంగా జీవించారని గుర్తు చేశారు. నేడు పాలు నూనె గాలి మట్టి కలుషితమయ్యాయని ఆసుపత్రికి బస్టాండ్ లో మాదిరిగా కుప్పలు కుప్పలుగా రోగులు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీలు విడుదల చేసే కాలుష్యంతో మూసి మురికితో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. పర్యావరణానికి ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే విధంగా రమణి బయో కాంపోస్టికా పరిశ్రమలో సంచులు తయారు చేయడానికి అయినా అభినందించారు. ఈ సంచులను, పర్యావరణ అనుకూల పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు తన సహకారం అందిస్తానని ప్రకటించారు.

**ప్లాస్టిక్ ఊబిలో కూరుకు పోతున్నాం**
**బిటీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

ప్రజలు ప్లాస్టిక్ ఊబిలో కూరుకుపోతున్నారని, మన చేజేతులా ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని నాశనం చేసుకుంటున్నా మని టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. వాడి పడవేసిన ప్లాస్టిక్ భూమిలో కరగనందువల్ల పంటలు పండడం లేదని, ప్లాస్టిక్ సంచుల్లో మూటగట్టి పడవేసిన ఆహారాన్ని తిని ఆవులు పశువులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ సంచులకు బదులు భూమిలో నీళ్లలో కరిగిపోయే బయో డీ గ్రేడబుల్ సంచులను ప్రతి ఒక్కరు వాడి ప్రోత్సహించాలని ఆమె కోరారు. ఇలాంటి పరిశ్రమల అభివృద్ధికి టీజీఐఐసీ ద్వారా సహకారం అందిస్తామని ప్రకటించారు.

**ప్రముఖుల సందేశాలు**

"టిఫ్" రాష్ట్ర అధ్యక్షుడు కే.సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, దండు మల్కాపురంలోని హరిత పారిశ్రామిక వాడలో రమణి బయో కాంపోస్టికా తరహాలో పర్యావరణ అనుకూలమైన 589 పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు. పారిశ్రామిక వాడల అభివృద్ధికి ప్రజలు ప్రభుత్వాలు సహకారం అందించాలని కోరారు. "కోవి" జాతీయ అధ్యక్షురాలు లలితా మాట్లాడుతూ, తమ సంస్థ ఆధ్వర్యంలో 1990 నుంచి ప్లాస్టిక్ నిషేధానికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పారు. రమణి బయో కంపోస్టికా పరిశ్రమ సమాజానికి ఎంతో ఉపయోగకరమైందని శుభాకాంక్షలు తెలిపారు. విజేత సూపర్ మార్కెట్స్ ఎండి జగన్మోహన్రావు మాట్లాడుతూ... ఈ పరిశ్రమలో ఉత్పత్తి చేసే సంచులు అన్నింటిని తమ విజేత సూపర్ మార్కెట్లలో వినియోగిస్తామని ప్రకటించారు. చౌటుప్పల్ పురపాలిక చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ, ప్లాస్టిక్ సంచులకు బదులుగా బయోడేబుల్ సంచులు వాడేందుకు తమ పురపాలిక పరిధిలో కృషి చేస్తామని తెలిపారు.

**శాస్త్రవేత్తకు సన్మానం**

ప్లాస్టిక్ సంచుల వలన ప్రజలకు పర్యావరణానికి కలుగుతున్న నష్టాన్ని నివారించేందుకు పర్యావరణ అనుకూలమైన సంచులను మొక్కజొన్న పొట్టు నుంచి తయారు చేసే టెక్నాలజీని కనిపెట్టిన డిఆర్డిఓ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వీర బ్రహ్మం ను ఎమ్మెల్యేలు అరికపూడి గాంధీ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ టెక్నాలజీని డిఆర్డిఓ ద్వారా పారిశ్రామికవేత్తలకు ఉచితంగా అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజలకు మేలు జరగాలని ఈ పరిశ్రమ పెట్టాం**
**బిరమణి, డాక్టర్ ప్రసాద్**
**"రమణి బయో కాంపోస్టికా" పరిశ్రమ వ్యవస్థాపకులు.**

వ్యాపార దృష్టితో కాకుండా ప్రజలకు పర్యావరణానికి మేలు చేసేందుకు పలువురికి ఉపాధి కల్పించేందుకు మల్కాపురంలోని హరిత పారిశ్రామిక పార్కులో రూ. పది కోట్ల పెట్టుబడితో పరిశ్రమను ప్రారంభించామని తెలిపారు. ప్లాస్టిక్ ను నిషేధించాలని సంకల్పం తీసుకునే గ్రామాలకు తమ పరిశ్రమలో ఉత్పత్తి చేసే బయో కాంపోస్టికా సంచులను తక్కువ ధరకే అందిస్తామని ప్రకటించారు. ప్లాస్టిక్‌ను ప్రజల నుంచి దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్

# మున్సిపల్ అధ్యక్షులుగా బొబ్బిళ్ల రాజేందర్ నియామకం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ మున్సిపల్ అధ్యక్షులుగా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంకి చెందిన బొబ్బిళ్ల రాజేందర్‌ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియమించి నియామక పత్రం అందజేశారు. నూతనంగా నియమించబడిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ మున్సిపల్ అధ్యక్షులు బొబ్బిళ్ల రాజేందర్ మాట్లాడుతూ... తమపై నమ్మకం ఉంచి మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి తన పేరును ఎంపిక చేయడంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారితోపాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ, టి పి సి సేవాదళ్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రావిరాల రాజేంద్రప్రసాద్, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, పబ్బు రాజు, మోగదాల



రమేష్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా,మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాధవన్ శేఖర్ వివిధ గ్రామాల ప్రజాతినిధులు సీనియర్ నాయకులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చౌటుప్పల్ పురపాలక సంఘం చైర్మన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. శనివారం అన్న ప్రసాద దాతలు కంచర కుంట్ల రామిరెడ్డి దంపతులు, చెవ్వగొని వెంకటేశం దంపతులు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన భక్తులు అదృష్టవంతులు అయ్యప్ప మాలధారణ అందరూ వల్ల అయ్యే పని కాదు స్వామివారి దయవల్ల మీరందరూ అయ్యప్ప మాల వేసి ఇక్కడ దేవాలయంలో ఉంటున్నారంటే ఇక్కడ సాక్షాత్తు శబరిమల నుండి అయ్యప్ప వచ్చి చౌటుప్పల్ లో ఉన్నట్లే అనిపిస్తాది అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ చేయడం గొప్ప సంకల్పంతో చేసే పని స్వామివారికి అన్న ప్రసాద వితరణ చేసి భక్తులు ప్రతి ఒక్కరు అయ్యప్ప స్వామి వారి అనుగ్రహం పొంది ఈ చౌటుప్పల పట్టణం దినదిన అభివృద్ధి చెంది ఆ అయ్యప్ప దీవాన్లు ఈ చౌటుప్పల పట్టణంపై మరియు ఈ ప్రాంతం పైన ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను. అన్న ప్రసాద వితరణ చేసిన భక్తులకు స్వామివారి అండదండలు ఎల్లప్పుడు ఉండి సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో భగవంతుడు కల్పించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురు స్వామి, బొబ్బిళ్ళ మురళి గురు స్వామి, తూర్పాటి శంకర్ గురుస్వామి, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి ,సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్ గౌడ్, పబ్బు కుమార్, పోలుదాసు నగేష్, బొడ్డు రాజేందర్ రెడ్డి, అనుమరాజ రాజశేఖర్ ,అనంతరామయ్య చౌదరి, గుర్రం వెంకటేశం, బోరెం వెంకట్ రెడ్డి, వేమిరెడ్డి ధర్మారెడ్డి, కిన్నె మధుసూదన్, జక్కర్తి శేఖర్, బోడ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ బియ్యం పట్టివేత

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండలంలోని మాదారం కలాన్ లో అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎఫ్ బియ్యం పట్టుకున్నట్లు శాలిగౌరారం ఎస్ఐ సైదులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ముందస్తు సమాచార మేరకు జక్కుల చంటి ఇంట్లో అక్రమంగా పిడిఎస్ బియ్యం ఉన్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించగా నిల్వ ఉంచిన 26 క్వింటాల్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇట్టి బియ్యం ప్రజల వద్ద కొనుగోలు చేసి ఇంటిలో ఉంచినట్లు తెలిసి వాటిని శాలిగౌరారం పోలీస్ స్టేషన్‌కి తరలించి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

సూర్య



# నిజాయితీ చాటుకున్న చిలుకూరు పత్రికా ఏజెంట్ శ్రీనివాసరావు




చిలుకూరు, మేజర్‌న్యూస్ : నారాయణపురం గ్రామంలో వరి కోత యంత్రం డ్రైవర్ గా పనిచేస్తున్న జానోత్ రవి హుజూర్‌నగర్ వెళుతూ సీతారాంపురం వద్ద తన పర్సును పోగొట్టుకున్నాడు. ఆఫర్స్ చిలుకూరు గ్రామానికి చెందిన కందుకూరు శ్రీనివాస రావు పేపర్ ఏజెంట్‌కు దొరకగా పర్సులో ఉన్న అడ్రస్ ప్రకారం బాధితుడికి ఏఎస్ఐ వెంకటేశ్వర్లు సమక్షంలో పర్సును అప్పగించారు. పర్సులో 6000 రూపాయల నగదు ఏటీఎం, పాన్ కార్డ్ ఆధార్ కార్డ్ ఉన్నాయి. ఈ సందర్భంగా శ్రీనివాసును పోలీసులు అభినందించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే







దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణ పరిధిలోని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి క్రీ'శే" కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని అఖిల భారత నిత్య అన్నదాన సత్రం, మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్ తో కలిసి ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నారు. తెలంగాణ కోసం తన మంత్రి పదవిని కూడా త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. బాపూజీ త్యాగాలు భవిష్యత్ తరాలకు ఆదర్శం విలువలకు కట్టుబడిన వ్యక్తిగా జీవితాంతం అదే విలువలతో బతికారని ఆయన సేవలను కొనియాడారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులకు కొండా లక్ష్మణ్ అండగా ఉన్నారనే విషయాన్ని ఎమ్మెల్యే గారు గుర్తు చేశారు. 1952లో బాపూజీ రూపొందించిన 'సహకార సంఘాలు' దేశంలోనే ప్రప్రథమం కావడం విశేషం. చేనేత ఉత్పత్తుల క్రయ విక్రయాల కోసం 1952లో 'హైకో'ను ఏర్పాటు చేశారు. ఇతర వృత్తుల వారిని కూడా సహకార రంగ పరిధిలోకి తెచ్చారు. 'తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటుతూ వచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం 'జలదృశ్యం' లోనే పురుడు పోసుకుంది. 1967,1973లో నల్గొండ జిల్లా భువనగిరి నుండి MLAగా ఎన్నికయ్యారు అని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావానికి ఇల్లు ఇచ్చి టీడీపీ పాలనలో ఇల్లును పొగుట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లీ నర్సింహా,అఖిల భారత సంఘం అధ్యక్షులు కండగట్ల స్వామి,భద్రాచలం పద్మశాలి అన్నసత్రం అధ్యక్షులు బోసిక యాదగిరి, పద్మశాలి అధ్యక్షులు శీరాందాస్ కృష్ణయ్య,కార్యదర్శి పగడిమర్రి రాఘు రాములు, కోశాధికారి పూలిజాల శ్రీనివాస్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, PACs చైర్మన్ కొంద్ర శ్రీశైలం యాదవ్,సీనియర్ నాయకులు తిపర్తీ రుక్మా రెడ్డి,హన్మంతు వెంకటేష్ గౌడ్,చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్,చేనేత సహకార సంఘం అధ్యక్షులు పులిపాటి నర్సింహా, వనం చంద్రమౌళి, అలె యాదయ్య,వనం జగదీష్, శ్రీనివాసులు, పున్న శైలజ, పుష్పాలత, ముషి అంజన్ (ప్రెస్),గాజుల ఆంజనేయులు, కౌన్సిలర్‌లు పులిజాల లక్ష్మి శ్రీనివాస్, గాజుల మురళీ, పున్న అమరావతి శ్రీనివాస్, పున్నబోయన భూదేవి సైదులు, గడ్డం వెంకటయ్య, యువ నాయకులు సుభాష్ నాయక్,పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ...

# మీడియా అకాడమీ చైర్మన్‌కు వినతి



నల్గొండ రూరల్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లాలో వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో 20 ఏళ్లుగా పనిచేస్తున్న నిరుపేద జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ ప్రెస్ క్లబ్, నల్గొండ తరఫున తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. శనివారం ఓ కార్యక్రమం లో పాల్గొనేందుకు నల్గొండ వచ్చిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ క్లబ్ బృందం కలిసింది. మీడియా అకాడమీ చైర్మన్ హెూదాలో తొలిసారి జిల్లాకు రావడంతో పాటు జాతీయ పత్రికా దినోత్సవ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గం శ్రీనివాస్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి శాలువతో సత్కరించడం జరిగింది. అనంతరం అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలంటూ, అందుకు మీడియా అకాడమీ తరఫున రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తగిన చొరవ తీసుకోవాల్సిందిగా శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అర్హులైన జర్నలిస్టులను గుర్తించి అందరికీ న్యాయం చేస్తామని, ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలపై ప్రభుత్వం ఒక పాలసీని రూపొందిస్తుందని ఆ మేరకు కచ్చితంగా నల్లగొండ జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు అందజేసే ప్రక్రియ ఉంటుందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, కార్యవర్గ సభ్యులు అశోక్ రెడ్డి, ఉపేందర్, సాధత్ అలీ, పుష్పాల మట్టయ్య, బజరంగ్ ప్రసాద్, కనకయ్య, భాస్కర్, ప్రేమ్ కుమార్, కంది శీను, బాలరాజు, కృష్ణ, వెంకటేశ్వర్లు, సత్యం, శేఖర్, హరిప్రసాద్, వెంకట్, అచ్యుతారావు, ప్రసాద్, రమేష్, కుశలవ చారి తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యంలో అంతర్భాగం

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని రాష్ట్ర మీడియా అకాడమీ అధ్యక్షులు కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాలలో తెలంగాణ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన "నల్గొండ జిల్లా సర్వస్వం" ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటైన నవంబర్ 16 ను జాతీయ పత్రికా దినోత్సవంగా పరిగణిస్తూ దేశవ్యాప్తంగా పత్రిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులు, సంస్థలు, ప్రజలకు పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పత్రికా స్వేచ్ఛ అనేది ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని, దేశంలో ప్రజాస్వామ్యం పొందుతున్న వారందరికీ, కోరుకుంటున్న వారందరికీ ప్రజాస్వామ్యం ఇంకా ఫరిఢవిల్లాలనుకునే వారందరికీ పత్రికా స్వేచ్ఛ అవసరమని అన్నారు. పత్రిక వృత్తిలో ఉన్నావారందరూ పత్రికా దినోత్సవాన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, పత్రికలకు స్వేచ్ఛ లేనప్పుడు అది ప్రజాస్వామ్యం కానేరదని, నిరంకుశ పాలన అవుతుందని చెప్పారు. పత్రికా రంగానికి సంబంధించి భారతదేశంలో నేడు పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని,ఇందుకు ఉదాహరణ ఇటీవల మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ లలో ఒక్కొక్క జర్నలిస్ట్ చనిపోవడం అని తెలిపారు.దీనిని బట్టి పత్రికా స్వేచ్ఛ మనగడ ప్రశ్నార్థకమైందని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై అనేక ఆటంకాలు వస్తున్నాయని, దీనిని ఎదిరించి కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పత్రికా రంగానికి ప్రజల అండదండలు కొనసాగితే తప్ప పత్రికా రంగానికి మనుగడ లేదని చెప్పారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నల్గొండ జిల్లా సర్వస్వాన్ని రూపొందించి విడుదల చేస్తున్నదని, గతంలో అనేక మంది వ్యక్తులు, సంస్థలపై కొన్ని జిల్లాలలో సారస్వాలు వచ్చినప్పటికీ తెలంగాణ సారస్వత పరిషత్తు రూపొందించిన నల్గొండ జిల్లా సారస్వము సమగ్రంతో కూడుకొని ఉందని ,తెలంగాణ సారస్వత పరిషత్తు తీసుకువచ్చిన ఈ గ్రంథంలో అన్ని అంశాలను పొందుపరిచారని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ సారస్వంత పరిషత్తు ను అభినందించారు.

# నేడే గ్రూప్-3 పరీక్షలు

## అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పార్టీ

**నల్గొండ జిల్లా బ్యూరో**

గ్రూప్-3 పరీక్షలు ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు ముందే పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రి పార్టీ కోరారు. శనివారం గ్రూప్- 3 పరీక్షలపై అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17,18 రెండు రోజులు గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నల్గొండలో 60, మిర్యాలగూడలో 28 మొత్తం 88 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం పేపర్ 1, 10 గంటలకు ప్రారంభమై12.30 కు ముగుస్తుందన్నారు. మధ్యాహ్నం పేపర్ 2 మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమై ఐదు గంటల 30 నిమిషాలకు ముగుస్తుందని, అదేవిధంగా 18వ తేదీ ఉదయం మాత్రమే పరీక్షలు ఉంటాయన్నారు. ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 12:30 గంటలకు వరకుపరీక్ష ఉంటుందన్నారు. బిరుదులు ఉదయం 8:30 గంటలకే పరీక్షా కేంద్రానికి రావాలన్నారు. పరీక్షా కేంద్రానికి వచ్చిన తర్వాత బయోమెట్రిక్ ఇవ్వవలసి ఉంటుందని దీనికి సమయం పడుతుందని అందువల్ల అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు రావాలని కోరారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, పాస్ ఫోటో లేదా ఇతర ఫోటో కలిగి న గుర్తింపు కార్డులతో ఏదో ఒక దానిని తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, లాప్టాప్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, క్యాలిక్యులేటర్లు వంటివి తీసుకురావద్దన్నారు. పరీక్షలు నిర్వహించే రెండు రోజులు నల్గొండ మిర్యాలగూడ పరీక్షా కేంద్రాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధిస్తామని వెల్లడించారు. టెలి కాన్ఫరెన్స్‌లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మండలి భవనంకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోకారం గ్రామంలో దివిస్ లేబోరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 19,76,000 రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మహిళా మండలి భవనం శంకుస్థాపనకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం పాల్గొని శంకుస్థాపన చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దివిస్ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. అంతేకాకుండా గోకారం గ్రామానికి మహిళా మండలి భవనం నిర్మాణం చేసినందుకు దివిస్ లేబోరేటరీస్ లిమిటెడ్ వారికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను మరెన్నో చేపట్టాలని దివి సంస్థని కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జగన్నాధ రావు స్పెషల్ ఆఫీసర్ మహేష్ రెడ్డి మాజీ సర్పంచులు మహిళా సంఘం అధ్యక్షురాలు గ్రామ ప్రజలు దివిస్ ప్రతినిధులు బి గోపి ఎస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడే మహాత్మ జ్యోతి బా పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల పనులు ప్రారంభం

ఆదివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న దేవతల బండపై ఉన్న స్థలంలో పది గంటల 30 నిమిషాలకు కొబ్బరికాయ కొట్టి విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నాం కావున అన్ని కుల సంఘాలకు సంబంధించిన అన్ని గ్రామాల గ్రామ శాఖ మండల శాఖ బీసీ కులాల సంబంధించిన ప్రతి ఒక్కరు ఇదే ఆహ్వానంగా భావించి కార్యక్రమంలో పాల్గొని మీ వంతు సహకారం అందించవలసిందిగా మనవి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అన్ని పార్టీల మండల పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు వాడు మెంబర్లతో సహా ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

# సమగ్ర స్వరూపం పుస్తకం ఆవిష్కరణ శ్రీనివాస్ రెడ్డి

## జిల్లా చరిత్రలతో రాష్ట్ర సమగ్ర స్వరూపం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : జిల్లా చరిత్రల్తోనే రాష్ట్ర సమగ్ర స్వరూపం ఆవిష్కృతం అవుతుందని తెలంగాణ మీడియా అకాడమి చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో 'నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం' పుస్తకా విష్కరణ జరిగింది. పుస్తకాన్ని ఆవిష్కరించిన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సారస్వత పరిషత్ 33 జిల్లాల సమగ్ర సర్వస్వాన్ని వెలువరించడం అభినందనీయమని అన్నారు. జిల్లా సాంస్కృతిక, సాహిత్య, ఆర్థిక, రాజకీయ చరిత్రను తెలుసుకోవడానికి ఈ గ్రంథం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. నల్లగొండ పేరు ఎలా వచ్చిందో ఇప్పటి తరానికి తెలియాలంటే ఇలాంటి పుస్తకాలు పఠించాలని సూచించారు. సభాధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ 33 జిల్లాల సమగ్ర స్వరూపం నేటి తరానికి అందించాలనే సంకల్పం మేరకు తెలంగాణ సారస్వత పరిషత్ ఈ పుస్తక ప్రచురణ చేపట్టిందని తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు పుస్తకాన్ని కొనుగోలు చేయడానికి ముందుకు వస్తే జిల్లాలోని అన్ని పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఈ పుస్తకాలు చేరుతాయని అన్నారు. దీని కోసం పరిషత్ డిస్కౌంట్ కూడా ఇస్తుందని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సూర్యా ధనుంజయ్ మాట్లాడుతూ ఒక పుస్తకం ప్రచురించాలంటే ఎన్నో పురిటి నొప్పులు పడాలాని అలాంటిది 33 జిల్లాల సమగ్ర స్వరూపాలు తీసుకురావడం సాధారణ విషయం కాదని అన్నారు. ఇలాంటి గొప్ప సాహిత్య సేవను చేస్తున్న తెలంగాణ సారస్వత పరిషత్ కృషిని ఆమె అభినందించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షులు డా. సాగి కమలాకర శర్మ మాట్లాడుతూ ఈ పుస్తకం పోటీ పరీక్షలకు కూడా ఉపయుక్తమని అన్నారు. నల్లగొండ జిల్లాలో ఎన్నో చారిత్రిక, సాంస్కృతిక కట్టడాలు, గ్రంథాలు, వ్యక్తులు ఉన్నారని వారందరి గురించి తెలుసుకోవడానికి ఈ సర్వస్వం దోహద పడుతుందని అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య మాట్లాడుతూ ఈ గ్రంథం ఎంతో మంది నల్లగొండ సాహితీ వేత్తలు కలిసి రూపొందించిన గ్రంథమని పాఠకులు ఆదరించాలని కోరారు. ప్రముఖ సాహితీవేత్త డా. శ్రీరంగాచార్య మాట్లాడుతూ తాను మహబూబ్ నగర్ లో నివసిస్తున్నా ఈ జిల్లాలో పుట్టినందుకు ఈ జిల్లా సమాచారంతో ఎన్నో గ్రంథాలు వెలువరించానని అన్నారు. నేటి తరాలు తనను గుర్తించడం లేదని ఆవేదన చెందారు. నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. ఉపేందర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా సమగ్ర స్వరూపం లాంటి బృహత్తర గ్రంథం తమ కళాశాలలో ఆవిష్కరించడం గర్వకారణమని అన్నారు. కార్యక్రమ అనంతరం వ్యాసకర్తలను దుశ్శాలువాతో సన్మానించి, పుస్తకాన్ని బహుకరించారు. కార్యక్రమంలో సమాచారశాఖ సంయుక్త సంచాలకులు కన్నెగంటి వెంకట రమణ, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, గ్రంథ రచనా కోర్ కమిటీ సభ్యులు డా. భిన్నూరి మనోహరి, డా. తండు కృష్ణ కౌండిన్య, డా. బండారు సుజాతా శేఖర్, పున్న అంజయ్య, డా. సాగర్ల సత్తయ్య, సాహితీవేత్తలు డా. సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, మునాసు వెంకట్, లవేందర్ రెడ్డి, కందుకూరి దుర్గాప్రసాద్, డా. పురుషోత్తమాచార్య, మేరెడ్డి యాదగిరి రెడ్డి, పెరుమాళ్ళ ఆనంద్, డా. ఉప్పల పద్మ, అధ్యాపకులు గోవర్ధనగిరి, డా. వాసా భూపాల్, డా. సైదులు, మల్లేశం, వెంకట్ రెడ్డి, భాగ్యలక్ష్మి, విద్యార్థినీ, విద్యార్థులు తదితర సాహితీవేత్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 19న ఆర్‌టిసి ముందు ధర్నాలు

## దండేంపల్లి సత్తయ్య

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఆర్టీసీలో కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న ఆర్టీసీ డిపోల ముందు జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నల్లగొండ డిపో గౌరవాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ ఆర్టీసీ డిపోలో కార్మికులకు 19 తేదీ జరుగు ధర్నా జయప్రదం చేయాలని కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ



2019 డిసెంబర్ నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆర్టీసీ నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని, సామాజిక భద్రత పథకాలైన పిఎఫ్, ఎస్ ఆర్ బి ఎస్,ఎస్ బి టి ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డ్ ఆఫ్ ట్రస్టీలను నియమించాలని, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు విధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోవడం విచారకరమని అన్నారు. కార్మిక సంఘాలను రద్దుచేసి గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ సభ్యుల నియామకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ కొత్త సభ్యులను నియమించడం సిగ్గుచేటు అని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు పని గంటలు, పని వేళలు ,పని భారాలు విపరీతంగా పెంచారని వారంలో ఆరు రోజులు పాటు సింగల్ క్రూ డ్యూటీలు చేస్తున్నారని, సిబ్బంది సరిపోను లేరని ఆఫ్ క్యాన్సల్ డబుల్ డ్యూటీ చేయాలని ఒత్తిడి చేయడమే కాక డ్యూటీ అయిపోయిన తర్వాత కూడా మరో ట్రిప్పు వేయమని బలవంతం చేస్తున్నారని అన్నారు. పెరిగిన పనిబారం మూలంగా మహిళల ను కూడా అర్ధరాత్రి వరకు డ్యూటీలు చేస్తున్నారని, కొంతమంది కార్మికులు డబల్ డ్యూటీలు చేయడం లేదని నెలకు నాలుగు డబల్ డ్యూటీలు కచ్చితంగా చేయాలని అలా చేయని పక్షంలో వారికి సెలవు ఇవ్వమని వారిపై చర్యలు తీసుకుంటామని డ్యూటీ చాట్లో మార్పులు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అత్యవసర పరిస్థితులలో కూడా ఒక రోజు సెలవు పొందడం గగనంగా మారింది దీనికి ప్రధాన కారణం సిబ్బంది కొరత అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేయకుండా కార్మికులను వేధించడం సరైనది కాదని తక్షణమే ఇటువంటి వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల వేధింపులను అరికట్టాలని, కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని ఈ నెల 19న ఆర్టీసీ డిపోల ముందు జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యు ఎఫ్ రీజియన్ అధ్యక్షుడు కందుల నరసింహ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, మారగోని నగేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

# డెడికేటెడ్ చైర్మన్‌కు బెస్తలకు అన్యాయం పై వినతిపత్రం

## గుండు వెంకటేశ్వర్లు




నల్గొండ టౌన్, మేజర్ న్యూస్ : వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ శనివారం నల్లగొండకు వచ్చిన సందర్భంగా తెలంగాణ బెస్త సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు కుల గణన విషయమై వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఎంతోకాలంగా నిర్లక్ష్యం చేయబడిన బీసీ కులగణన అంశాన్ని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెసు ప్రభుత్వం చేపట్టిన కులగణనకు సంబంధించి అనేక అంశాలను కమిషన్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. బెస్త లను గత 60 సంవత్సరాలుగా సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో అనగదొక్కుతున్న విషయం పై వారికి సమగ్ర సమాచారాన్ని అందించడం జరిగింది. బెస్తల జీవనాధారమైన చేపలు పట్టుకునే వృత్తిని ఆగం చేసి, ఇతర కులస్తులు చెరువుకుంటలను కబ్జా చేయడానికి సంబంధించి అనేక అంశాలతో పాటు బెస్తలకు సముచిత స్థానం కల్పించాలని కోరడం జరిగింది. గంగపుత్ర, మత్స్యకార పేరుతో అనేక కులాల వాళ్ళు చేలామని అవుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. గంగపుత్ర అనేటువంటి కులాన్ని ఇతర కులాలు చెప్పే అటువంటి ప్రమాదం ఉన్నది, కాబట్టి దానిని జాగ్రత్తగా పరిశీలించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# డెడికేటెడ్ చైర్మన్ బి.సిలు అభివృద్ధి చెందాలని వినతి

## బొమ్మరబోయిన కేశవులు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వెనుకబడిన తరగతుల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వర్తింప చేసి అన్ని రంగాలలో అభివృద్ధి చెందే లా కృషి చేయాల్సిన అవసరం ఉందని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. శనివారం నల్గొండకు విచ్చేసిన తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ చైర్మెన్ భూసాని వెంకటేశ్వర్లు కు ఆయన బీసీ రిజర్వేషన్లపై పలు అంశాలతో కూడిన లేఖను అందజేశారు. వెనుక బడిన తరగతుల కులాలలో అత్యంత వెనుకబడిన కులాలు ఎన్నో ఉన్నాయని, వారిని గుర్తించి రిజర్వేషన్ ఫలాలు అందేలా కమిషన్ చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనతో ఎంతో ఉపయోగం ఉందని చెప్పిన ఆయన రిజర్వేషన్ ఫలాలు అరుగులకు అందినప్పుడే సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రో.డా.మధు, నెలపట్ల సత్యనారాయణ, తాళ్ళ నిరంజన్, ఎన్.రాజేంద్రప్రసాద్, వెంకన్న పాల్గొన్నారు.

# ఘనంగా ఛాయా సోమేశ్వర ఆలయంలో జ్వాల తోరణం

## గంట్ల అనంత రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని పానగల్‌లో గల ఛాయా సోమేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం జ్వాలా తోరణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ మరియు రుద్ర సేన ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి నిరంతరాయంగా అభిషేకాలు నిర్వహించారు. జ్వాలతోరణాన్ని గౌరవ కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాటి గారు, నల్గొండ జిల్లా మెజిస్ట్రేట్ నాగరాజు గారు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి గారు జ్వాలా తోరణాన్ని వెలిగించి ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంత రెడ్డి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజున జ్వాలా తోరణాన్ని నిర్వహిస్తారని జ్వాల తోరణం దర్శించుకోవడం వలన మానవులకు పునర్జన్మ ఉండదని మరియు సకల పాపాలు నశిస్తాయని మనకు పురాణాలు తెలియజేస్తున్నాయని తెలిపారు. భక్తులు కోనేటి దగ్గర దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో గౌరవ కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాటి గారు, జిల్లా జడ్జ్ నాగరాజు గారు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి గారు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ఆలయ ఈవో రాపోలు బాలకృష్ణ, ఇన్స్‌పెక్టర్ బి.సుమతి, శ్రీనివాస్ శర్మ, గుండగోని శ్రీదేవి సోమశేఖర్, హరిబాబు, కాసర్ల శేఖర్ రెడ్డి, ధారా వెంకట్, చింతల వెంకటరెడ్డి, గంట్ల భరత్ రెడ్డి, ఆలయ అర్చకులు జంగం ఉదయ్ కుమార్, జంగం అజయ్ కుమార్ మరియు పురాతన దేవాలయాల సేవ ట్రస్టు సభ్యులు,రుద్రసేన సభ్యులు పాల్గొన్నారు.